

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 02 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8




### సింగరేణి కార్మికులకు నెలలోపు

## వేజ్బోర్డు ఎరియర్స్ చెల్లింపునకు సంసిద్ధం

- వేజ్బోర్డు ఎరియర్స్ రూ.1726 కోట్లు చెల్లింపునకు భారీ కసరత్తు
- ఛైర్మన్ ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశంపై ముమ్మర ఏర్పాట్లు
- ఒక్కో కార్మికుడికి సగటున రూ.4 లక్షలు వరకు ఎరియర్స్
- అన్ని విభాగాలను సన్నద్ధం చేసిన డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరామ్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01 (మనం ప్రతినిధి):** సింగరేణి కార్మికులకు చెల్లించాల్సి ఉన్న 23 నెలల 11వ వేజ్బోర్డు బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించిన నేపథ్యంలో డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) ఎన్.బలరామ్ సారథ్యంలో ముమ్మర ఏర్పాట్లను చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.1726 కోట్లను బకాయిలుగా చెల్లించనున్నామని, సగటున కార్మికుడు సుమారుగా రూ.4 లక్షల వరకు ఎరియర్స్ అందుకుంటాడని ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా పెద్దమొత్తంలో వేతన బకాయిలను చెల్లిస్తున్న నేపథ్యంలో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఉండేందుకు వీలుగా నెల రోజుల వ్యవధిలో రెండు విడతలుగా బకాయిలను కార్మికుల ఖాతాల్లో జమ చేయనున్నామని తెలిపారు.వేతన బకాయిల లెక్కింపు 2లో..

## అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్





**ఖమ్మం, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** జిల్లాలో ఆరు రోజుల పాటు నిర్వహించే అగ్నివీర్ రిక్రూట్మెంట్లో భాగంగా హాజరైన అభ్యర్థులకు నిర్వహించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం తెల్లవారుజామున సందర్శించి ఏర్పాట్లను, అభ్యర్థుల ఫిట్నెస్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మీ కల్నల్ కిట్స్ కె దాస్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి అర్బన్ తహశీల్దారు స్వామి ఉన్నారు.

## భద్రాద్రి బిఆర్ఎస్‌లో వర్గ పోరు

- 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశం
- నియోజవర్గం ఇంచార్జ్‌గా బాలసానిని నియమించాలని డిమాండ్
- అయోమయంలో పార్టీ క్యాడర్



**భద్రాచలం సెప్టెంబర్ 1(మనం న్యూస్):** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు కొనసాగుతూనే ఉంది. మొన్నటి వరకు తెల్లం వెంకట్రావుకి పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వవద్దని కొనసాగిన అసమ్మతి ఇప్పుడు భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా బాలసాని లక్ష్మీనారాయణ నియమించాలని డిమాండ్ చేస్తోంది. భద్రాచలం డివిజన్లోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం ,వాజేడు మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు శుక్రవారం సమావేశమై అల్టిమేటం జారీ చేశారు. కొన్ని నెలల క్రితం భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జిగా బాలసాని లక్ష్మీనారాయణ కి ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటీఆర్ బాధ్యతలు అప్పగించారు. అడప తడప సమావేశాలు ఏర్పాటు చేస్తూ బాలసాని లక్ష్మీనారాయణ కార్యకర్తలకు, నాయకులకు దిశ నిర్దేశం చేసేవారు. ఇటీవల భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జిగా ఎమ్మెల్సీ తాత మధు, ప్రభుత్వ విప్ రేఖ కాంతారావు భద్రాచలం నియోజకవర్గం పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. మొదటినుంచి భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా బాలసాని లక్ష్మీనారాయణ కి మంచి పట్టు ఉంది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయిన తెల్ల వెంకట్రావు తిరిగి బిఆర్ఎస్ చేరి అసెంబ్లీ టికెట్ సాధించుకున్నారు. తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత బోదెబోయిన బుచ్చయ్య ఎంఎల్ఏ టికెట్ ఆశించారు. ఆ తర్వాత వెంకట్రావు మళ్లీ టిఆర్ఎస్ పార్టీలో చేరడం, భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించటం చకాచకా జరిగిపోయింది. బుచ్చయ్య ఆశలపై తెల్లం వెంకట్రావు రూపంలో అనుకోని రూపంలో ఎదురు దెబ్బ తగిలింది. అంతే భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు అందరూ ఒకటయ్యారు. తెల్లం వెంకట్రావు అభ్యర్థి ని సమర్థించలేక బాలసాని లక్ష్మీనారాయణ ని భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించాలని ఐదు మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు. తెల్లం వెంకట్రావ్ కి అసెంబ్లీ టికెట్ వచ్చింది అనే సంతోషం కంటే, పార్టీలో వర్గపోరుతో జరుగుతున్న నష్టం పైనే ఆందోళన చెందుతున్నట్లు సన్నిహితులు ముందు వాపోతున్నట్లు తెలిసింది. ఇటీవలే భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు మార్చాలని అధిష్టానం నిర్ణయం 2లో..




# నేడే చెన్నై షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

### – ఖమ్మం గుమ్మాన వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం
### –ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతి శెట్టి , మంత్రి అజయ్ కుమార్ రాక

**ఖమ్మం, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** ఖమ్మం గుమ్మాన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం ది చెన్నయ్ షాపింగ్ మాల్ శనివారం ప్రారంభం కానుంది. ఖమ్మం బైపాస్ రోడ్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో అధునాతన హంగులతో నిర్మించిన ది చెన్నై షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం కానుంది. ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా 17 వ షోరూం ఆవిష్కృతం కానుంది. విశాలమైన పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, సరికొత్త డిజైన్లతో మగువల మనసు దోచే పట్టు ఫ్యాన్సీ, కిడ్స్, మెన్స్ వేర్, సరి కొత్త డిజైన్లతో రూపొందించిన జ్యుయలరీ అతి తక్కువ ధరకే ఈ షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ది చెన్నై షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మర్రి శిధర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పలువురు నగర ప్రముఖులు, తదితరులు హాజరుకానున్నారు. ఖమ్మంలో అంగరంగ వైభవంగా చెన్నై షాపింగ్ మాల్




ప్రారంభోత్సవ వేడుక శనివారం జరుగనున్న నేపథ్యంలో ఈ ప్రారంభ వేడుకకు అందరూ ఆహ్వానితులేనని, ఆదరించండి వస్త్ర, ఆభరణాలు కొనుగోలు చేయండని నిర్వాహకదారులు కోరారు.

# సహస్ర సువాసినిల కుంకుమార్చన నిర్వహించడం అభినందనీయం

### ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు

**తొర్రూర్, సెప్టెంబర్ 01(మనం న్యూస్):** తొర్రూరు సుందర సత్సంగ్ ఆధ్వర్యంలో శ్రీ మురళీకృష్ణ త్రయోదశ వేడుకల సందర్భంగా శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్ర సువాసినిల కుంకుమార్చన నిర్వహించడం అభినందనీయం అని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు చెప్పారు సుందరసత్సంగం గురువు వజ్రోత్సవ వేడుకలు, సుందర



సత్సంగ్ రజతోత్సవం లను పురస్కరించుకొని అధ్యక్షురాలు మాశెట్టి జమున, నూనె స్వరూప రాణి, సుందర సత్సంగ్ తొర్రూరు అధ్యక్షులు ఏ మోహన్ రెడ్డి, మా శెట్టి రమేష్ ల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచన సర్వదేవత ఆవాహన తదితర పూజా కార్యక్రమాలతో పాటు సుభాసీనుల కుంకుమార్చన అనంతరం చిదిరాల శ్రీనివాస్ జన్మదినం దిలీప్ రమ్యల మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదానమును విచారణ చేశారు సాయంత్రం కృష్ణ మందిరంతోపాటు పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లలితా సహస్రనామం పారాయణం చేసి ప్రసాద్ వితరణ చేశారు. ఈనెల 6వ తేదీ వరకు నిర్వహించబడతాయని తెలిపారు ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత, నూనె స్వరూప రాణి తో పాటు 250 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు

# చీమలపాడు సర్పంచ్ సస్పెండ్

### -- అటవీ అధికారులపై దాడితో కలెక్టర్ చర్యలు

**కారేపల్లి రూరల్, సెప్టెంబర్1 (మనం న్యూస్)** :మండల పరిధిలోని చీమలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషోర్ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు రెండు రోజుల క్రితం జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్ ఇటీవల అటవీ అధికారులపై దాడి చేశారని ఫిర్యాదుతో కేసు నమోదు అయింది. దీంతోపాటుగా ఈ విషయాన్ని జిల్లా అటవీశాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అటవీ అధికారులపై దాడి చేస్తూ, గ్రామస్తులను దురాక్రమణలకు ప్రేరేపిస్తూ, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం నుండి ఇసుక, రాళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నారని, చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగిస్తూ, దురాక్రమణదారుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో బోరు వేయడానికి అవకాశం కల్పిస్తున్నారని జిల్లా అటవీ అధికారుల ఫిర్యాదు మేరకు సర్పంచ్ కిషోర్ ను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా అభియోగా లకు సంబంధించి భాధిత సర్పంచ్ తెలిపిన సంజాయిషీ ఆమోద యోగ్యంగా లేకపోవడం, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తన విధులను నిర్వర్తించడం విఫలమైనందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా మండలంలో సస్పెండ్ అయిన రెండో సర్పంచ్ గా కిషోర్ ఉన్నారు. జిల్లా కలెక్టర్ మండలంలోని సర్పంచ్ ల పనితీరుపై దృష్టి సారిస్తే మరికొంతమంది ఈ లిస్టులో చేరవచ్చని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.




# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ..

**దంతాలపల్లి సెప్టెంబర్01(మనం న్యూస్):** మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల కులదైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ఎంఎల్ఏ డి యస్ రెడ్యానాయక్ భూమి పూజ చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యువ నాయకులు డిఎస్



రవిచంద్ర,జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంపేట, రాము, మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్, మండల మహిళా అధ్యక్షురాలు గిర్వాణి, కడుదుల మహేందర్ రెడ్డి, నాగిరెడ్డి వెంకటరెడ్డి ,అంకం సోమేశ్వర్ ముదిరాజ్ కులస్తులు రొయ్యల సురేష్, రొయ్యల అశోక్, ల్ బాధ నరసయ్య, గోనెల ఎల్లయ్య పాల్గొన్నారు.

**దాట్ల,రెపోని గ్రామంలో పలు కుటుంబాలకు పరామర్శ**

దాట్ల గ్రామంలో బోర సురేష్ కుటుంబ సభ్యులను రేపోని గ్రామంలో సాధు మల్లారెడ్డి కుటుంబ సభ్యులను ఎంఎల్ఏ పరామర్శించారు.

# ఎయిడ్స్ పై అవగాహన

**మధిర, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతీ



జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జిల్లా ఎయిడ్స్ లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారిణి డా ప్రవీణ ఆదేశాలు మేరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు హై రిస్క్ గ్రూపు ప్రాంతాల్లో చేపట్టే విధంగా శుక్రవారం పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పీహెచ్ సి ఎయిడ్స్ లెప్రసీ నోడల్ అధికారి లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో దెందుకూరు రోడ్డులో ఉన్నవైకుంఠం కోల్ స్టోరేజ్ లో పని చేస్తున్న శ్రీ కాకుళం కూలీ సహోదరులకు సంపూర్ణముగా హెచ్ఐవి /ఎయిడ్స్ దాని ప్రభావం వ్యాది లక్షణాలు నివారణ మార్గాలు గురించి వివరించి ఎయిడ్స్ చిత్రపటాల ద్వారా అవగాహన పరిచి ప్రతి యువత హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కల్గి ఉండాలి అని స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేసుకొనుటకు బిడియ పడకుండా ముందుకు రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమం వైకుంఠం కోల్ స్టోరేజ్ యజమాన్యం ,సూపర్ వైజర్, సిబ్బంది , అక్కడ పని చేసే కూలీలు వివిధ గ్రామాలు నుండి వచ్చిన రైతు సోదర్లు పాల్గొన్నారు.అనంతరం కొండయ్య చిరు వ్యాదులకు చికిత్స చేసి తగిన మందులు అందజేశారు.



# ఎమ్మెల్యే పర్యటన విజయవంతం

### నీరాజనం పలికిన ప్రజలు

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 01(మనం న్యూస్ ):**అశ్వారావుపేట లో భారీ 100 కారుల కాన్వేంట్ తో మొదలైన ఎమ్మెల్యే ప్రచార యాత్ర శుక్రవారం విజయవతంమైంది. మండలంలోని అచ్చుతాపురం స్టేజి వద్ద నుంచి 100 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరినఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణ పురం గ్రామపంచాయతీ నందు గల సీసీ రోడ్డుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ చిన్నంసెట్టీ.వరలక్ష్మి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు,బండి పుల్లారావు, జూపల్లి రమణారావు,మందపాటి మోహన్ రెడ్డి, సంకా .ప్రసాద్, తాడేపల్లి. రవి, చిన్నాంసెట్టీ.వెంకట 9 నరసింహం, కాసాని చంద్ర మోహన్ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు నెలలోపు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించడానికి పర్సనల్ విభాగం, అకౌంట్స్, ఆడిటింగ్, ఈఆర్పీ, ఎస్ఏపీ, ఐటీ తదితర అన్ని విభాగాల సమన్వయంతో శుక్రవారం నుంచి ప్రక్రియ ప్రారంభించామన్నారు. ముందుగా ఉద్యోగుల వేతన ఎరియర్స్పై ఆడిటింగ్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, అనంతరం ప్రోగ్రామ్ రూపకల్పన, ఎస్ఏపీ టెస్ట్ రన్లను కూడా తక్కువ సమయంలో పూర్తి చేసి చెల్లింపులకు మార్గం సుగమం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఏ దశలోనూ జాప్యం జరగరాదని స్పష్టం చేశారు. నెలరోజులలోపు చెల్లించాలని ప్రాథమికంగా అనుకుంటున్నప్పటికీ అంతకన్నా ముందే చెల్లించడం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 11వ వేజ్ బోర్డు ను వేతనాలను అందరికన్నా ముందే సింగరేణి లో అమలు జరిపామని, ఈ మేరకు కంపెనీకి ఏడాదికి సుమారు రూ.12 వందల కోట్ల అదనపు వ్యయం అవుతోందని, దీనితోపాటు ప్రస్తుతం చెల్లించే ఎరియర్స్ రూ.1,726 కోట్లతో కలిపి మొత్తం దాదాపు 3 వేల కోట్ల చెల్లింపులను చేయనుందని పేర్కొన్నారు. ఈ బకాయిలను ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న కార్మికులకు చెల్లిస్తున్నామని, పదవీ విరమణ చేసిన కార్మికులకు త్వరలో చెల్లిస్తామన్నారు.ఈ సమావేశంలో జీఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం బి.హనుమంతరావు, జీఎం(ఎఫ్ అండ్ ఏ) సుబ్బారావు, జీఎం(ఇంటర్నల్ ఆడిట్) శ్రీ రమణ, పీఎం(ఈఆర్పీ)హర ప్రసాద్ , డీజీఎం(ఎస్ఏపీ) వెంకటేశ్వరరావు , మేనేజర్ (ఐటీ) వేణుగోపాల్ , డీజీఎం(పర్సనల్) అజయ్ కుమార్, పర్సనల్ మేనేజర్ వరప్రసాద్ డిప్యూటీ పీఎం ప్రవీణ్, సీనియర్ పీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి బిఆర్ఎస్‌లో వర్గపోరు

**(మొదటి పేజీ తరువాయి)** తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కొత్తవారిని అధ్యక్ష,కార్యదర్శులుగా నియమిస్తే త్వరలో జరిగే ఎన్నికల్లో తమకు ప్రాధాన్యత దక్కదని సీనియర్లు అభిప్రాయం పడుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీలోని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ తెల్లం వెంకట్రావు కి అసెంబ్లీ టికెట్ వచ్చిందన్న సంతోషం ఒక్కరోజు కూడా లేదని చెప్పాలి. ఇప్పటికే రెండుసార్లు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం. రెండు సార్లు కూడా భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందటంపై ఆ పార్టీ అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

**కారేపల్లి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్)**;వైరా శాసనసభ్యులు నాయక్ శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. కారేపల్లి రేంజ్ అటవీ శాఖ అధికారి శోభన్, కరిష్మా దంపతుల కుమారుడు రుద్రాన్స్ ను ఆశీర్వదించారు. బిక్యా తండా గ్రామ శాఖ అధ్యక్షుడు వాంకుడోత్ కరణ్ సింగ్ చేయి విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సూర్య తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దారావత్ చిన్నా మృతి చెందడంతో చిన్నా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, ఉన్నం వీరేందర్, బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ ధారవత్ మంగిలాల్, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీలు బాణోత్ రమేష్, భూక్య సోని జంలా, సర్పంచ్ లు బాణోత్ కుమార్, ఆదినారాయణ, మండల మహిళ అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, సొసైటీ డైరెక్టర్ లు మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, తోటకూరి రాంబాబు, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా, నాయకులు భూక్య రాంకిషోర్, ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, శంషుద్దీన్, బాణోత్ వీరన్న చక్రం, జాల సాంబ, అదేర్ల రామారావు, షేక్ షఫీ, చందర్, ఠాగూర్ రవి, ప్రసాద్, తొగరు శ్రీను తదితరులు.



# సత్యంకు నివాళులు అర్పించిన పొంగులేటి



**కారేపల్లి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్)ః** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి సత్యం ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇమ్మడి సత్యం ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సహాయం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బండారు యల్లయ్య పార్థివ దేహానికి కందాల స్టాలిన్ రెడ్డి నివాళి



**తిరుమలాయపాలెం,సెప్టెంబర్ 1 (మనం న్యూస్) ః** మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ బిఆర్ఎస్ శాఖ కార్యదర్శి అయినా శ్రీ బండారు ఉపేందర్ నాన్న బండారు యల్లయ్య శుక్రవారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యు లు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి అన్నగారి కుమారుడు శ్రీ కందాల స్టాలిన్ బండారు ఎల్లయ్య ప్రార్థియోధ్యహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాని దాన ఖర్చులకొరకు రూ: 10, 000 అందచేశారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి దేవరం దేవెందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల ఉపాధ్య క్షులు ఆర్మీ రవి మరియు సుబ్లేడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

..ఫైర్ ఆఫీసర్ యర్రగుంట వెంకటేశ్వరరావు



**మధిర, సెప్టెంబర్1(మనం న్యూస్):** మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధిర ఫైర్ స్టేషన్ సిబ్బంది చేత అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినపుడు ఎలా సులువుగా మంటలు ఆర్పవచ్చో డెమో ద్వారా అవగాహన కల్పించారు. అదేవిదంగా పెద్దభవనాలలో అగ్నిప్రమాదాలు సంభవించినపుడు అందుబాటులో ఉన్న అగ్ని ప్రమాద నివారణోపకరణాలను ఏ విదంగా ఉపయోగించాలో వివరించారు.అనంతరం ఫైర్ ఆఫీసర్ యర్రగుంట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మధిర ఎంప్లాయిస్ కాలనీలోని ఫైర్ స్టేషన్ ఫోన్ నెంబర్101 లేదా8712699284, 08749274301లకు కాల్ చేసినట్లయితే ఫైర్ సిబ్బంది సకాలంలో ప్రమాదాల నుంచి కాపాడుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ఫైర్ సిబ్బంది అనంత రామిరెడ్డి, చెన్నారావు, మోహన్ లతో పాటు పాఠశాల సిబ్బంది మేడేపల్లి శ్రీనివాసరావు రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బాణవత్ భావ్ సింగ్, గుంటుపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నాగప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సెప్టెంబర్01( మనం న్యూస్):**మండల పరిధిలోని లింగాల గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ భర్త దేవరపల్లి నాగప్రసాద్ ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం నాగప్రసాద్ గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన చావాజ్యోతి, తాళ్లూరి అప్పారావు, మద్దినేని సత్యనారాయణ ,మునిగంటి శంకరలను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివాహం జరిగిన నూతన వధూవరులు యశోద ,ఆనంద్ లను ఆశీర్వదించి, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలు ప్రస్తావించగా ఉన్నత ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్కినేని రఘు, నాయకులు మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ, వార్డు సభ్యులు తేల్లూరి శిరోమణి, సిహెచ్ కిరణ్, పూసులూరి శ్రీనివాసరావు, సరాబు వెంకటేశ్వరరావు ,చెరుకూరి మోహన్ రావు, మట్టూరి శ్రీను, చావా శ్రీను, దేవరపల్లి అనిల్, మట్టూరి రాజేష్ ,అల్లు సుదర్శనం, సంజీవరావు ,బాలు పాల్గొన్నారు.

# బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి



**కారేపల్లి, సెప్టెంబర్1 (మనం న్యూస్) ః** ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోనిప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేల కాయలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మేనేజ్మెంట్లు, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతి షెడ్యూల్ ని విడుదల చేసిందని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీల షెడ్యూల్ ను ఈనాటికీ విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం నాగేశ్వరరావు, బి మంగిలాల్, సంఘం నాయకులు శేషయ్య, రమేష్, బాలాజీ, గంగాధర్, శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, సక్రాం, పద్మ, తార, సక్రాం, వెంకటేష్ పాల్గొన్నారు.

# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్గా గంగవరపు శామ్యూల్ దేవసహాయం



**కల్లూరు సెప్టెంబర్ 01( మనం న్యూస్):** నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా రిటైర్డ్ ఉపాధ్యాయుడు, గతంలో నేషనల్ లిటరసి ప్రోగ్రాం లో బెస్ట్ యం ఎల్ ఓ అవార్డు గ్రహీత జి.యస్ దేవ సహాయం నియమితులయ్యారు. నిన్న హైదరాబాద్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో నేషనల్ ఫౌండర్ గా శ్యాం పాల్ మేడం బ్యులా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరుణాకర్ ఖమ్మం జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు గుర్రాల సత్యానందం దేవసహాయం కు నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భం గా శామ్యూల్ దేవ సహాయం మాట్లాడుతూ రాష్ట్రం లో క్రైస్తవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం తో పాటు పాస్టర్స్ యొక్క ఆర్థిక పరమైన అంశాలను కూడా ప్రభుత్వం తో చర్చించి వారికి పెన్షన్ సౌకర్యాల ను ఇప్పించే క్రమంలో కృషిచేస్తానని తెలియజేశారు.శామ్యూల్ దేవసహాయం ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖాకీ చొక్కాల పంపిణీ



**ఏన్కూరు, సెప్టెంబర్ 1(మనం న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ లోక్ సభ పక్షనేత నామా నాగేశ్వరరావు తండ్రి నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కృషితో ఆటో, టాక్సీ కార్మికులకు శుక్రవారం ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని తిమ్మరావుపేటలో పరిసర గ్రామాల ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, గ్రామ సర్పంచ్ ఆరేం సుహాసిని, జగ్యా, వీరు నాయక్, భూక్య బాలాజీ, ఇసనపల్లి నాగేశ్వరరావు, కొండపల్లి వీరబ్రహ్మం, జనార్ధన్, గోపీనాథ్, తురక నరసింహారావు, హరి, నాగేశ్వరరావు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటా పురంలో బూత్ స్థాయి సమావేశం



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 1( మనం న్యూస్):** మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండలం వెంకటాపురం గ్రామంలో బూత్ లెవెల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రాధాన్యం ఇస్తుందని నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోకి తెస్తుందని కేసిఆర్ భూటకపు హామీలను నమ్మి ఎవరూ మోసపోవద్దని భట్టి విక్రమార్క,రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్స పార్టీ అధికారం కాయమని అందరూ కలిసి పనిచేయాలని దుంప వెంకటేశ్వరరెడ్డి సూచించారు ఈ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి నాగరాజు ఆధ్వర్యం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భూక్యా లక్షణ మర్రి అర్జున్ పుతుంభాక శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# యర్రబోయినపల్లిలో పోషకాహార మాసోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 01( మనం న్యూస్):** ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటేనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఏ సి డి పి ఓ రత్తమ్మ అన్నారు. మండల పరిధిలోని యర్రబోయినపల్లి అంగనవాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ పర్యవేక్షణలో చంద్రుపట్ల సెక్టార్ సూపర్ వైజర్ జొన్నలగడ్డ సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ పోషకాహారాలు యొక్క ప్రాధాన్యత గురించి తల్లులకు క్షేత్రస్థాయిలో తెలియజేసి, పుట్టిన బిడ్డలకు ఎటువంటి పోషకాలున్న ఆహారాన్ని అందించాలో సూచించారు. తల్లిపాలతో సరి సమానంగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వగలిగితే పిల్లలు ఆరోగ్యంతో పాటు వయసుకు తగ్గ బరువు, పెరుగుదల కలిగి ఉంటారని తెలిపారు.గర్భిణీగా ఉన్నప్పటి నుంచే మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డకు సమృద్ధిగా పాలను ఇవ్వగలుగుతారని, సుఖ ప్రసవం అవుతారన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు వారిచ్చే సలహాలు సూచనలు పాటించినట్లయితే తల్లి పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకువచ్చిందని , మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచర్స్ విజయ లక్ష్మి, యశోద ఆదిలక్ష్మి, ఆశా వర్కర్లు, తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి లక్ష్మీ వేణిశ్రీ కి ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 1 ( మనం న్యూస్ ) :** పెనుబల్లి టేకులపల్లి గ్రామానికి చెందిన వై నరసింహారావు కుమార్తె వేణిశ్రీ కి ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంగా విద్యకుసుమాన్ని శాలువా కప్పి ఆశీర్వదించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ 'నేటి ఆధునీక యుగంలో చదువు అనేది చాలా ముఖ్యం. రానున్న రోజుల్లో వైద్యసాంకేతిక రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకు ప్రతోక్కరూ కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి ఓ ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ..డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. వేణిశ్రీ మంచిగా చదువుకోని గొప్ప డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆకాంక్షించారు.. భవిష్యత్తులో ఏమవసరం ఉన్న కానీ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం వేణిశ్రీకి శాలువ కప్పి దీవించారు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య.

## సత్తుపల్లికి నూతన అర్బన్ ప్రాథమిక వైద్య కేంద్రం మంజూరు వైద్య ఆరోగ్యశాఖ జీవో జారీ : ఎంఎల్ఏ సండ్ర హర్షం



**సత్తుపల్లి, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** ప్రాథమిక వైద్యాన్ని మరింత మెరుగుపరిచే క్రమంలో భాగంగా అవసరం నిమిత్తం సత్తుపల్లి పట్టణంలో అర్బన్ ప్రాథమిక వైద్య కేంద్రం మంజూరైంది. కోటి 43 లక్షల రూపాయలతో సత్తుపల్లి పట్టణంలో నిర్మించనున్నట్లు ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ జీవోను జారీ చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. అర్బన్ ప్రాథమిక వైద్య కేంద్రం ఏర్పాటుతో పట్టణవాసులకు వైద్య సేవలు మరింత చేరువకానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మహత్యకు కారకులైన నలుగురిపై కేసు నమోదు

**కారేపల్లి, సెప్టెంబర్1 (మనం న్యూస్) :** ఒక వ్యక్తి ఆత్మహత్య కారకులైన నలుగురిపై శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు. దీనికి సంబంధించి మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కారేపల్లి గ్రామానికి చెందిన జవ్వాజి రాంబాబు (40), మానసకు 15సంవత్సరాల క్రితం వివాహముకాగా ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో రాంబాబు తల్లి లక్ష్మికి, సోదరి ఆళ్ళ హైమావతికి మధ్య భుమి పంపకంలో గత కొద్దిరోజులుగా వివాదము జరుగుతుంది. వివాదాన్ని పరిష్కరించేందుకు గత నెల 24 వ తేదీన జవ్వాజి శ్రీను, ఇమ్మడి తిరుపతి రావు అనే ఇరువురు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతి నిర్వహించారు. ఈ పంచాయతీలో తల్లి లక్ష్మి, ఇద్దరు పెద్దమనుషులు తన భర్తను అవమానించి, బెదిరించడంతో మనస్థాపాన్ని గురై వెంటనే చేనులోకి వెళ్లి పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసుకుని తన చావుకు ఆ నలుగురే కారణమని పేర్కొన్నాడు. రాంబాబు పురుగుమందు తాగిన విషయాన్ని గమనించి ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. శుక్రవారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ రాంబాబు మృతి చెందాడు. తన భర్తను ఆత్మహత్యకు ప్రేరేపించే విధంగా అత్త, ఆడపడుచు, ఇద్దరు పెద్ద మనుషులు చేశారని భార్య మానస ఫిర్యాదు చేయడంతో ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీనగర్‌లో గడపగడపకూ కాంగ్రెస్ మ్యానిఫెస్టో



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 1 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి, గాంధీ నగర్ లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి , మందపాటి ముత్తా రెడ్డి , మలిరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి , ఉడతనేని అప్పారావు , గాదిరెడ్డి సుబ్బారెడ్డి , దూదిపాల రాంబాబు , రవీందర్ రెడ్డి , మౌలాలి , కొత్తూరు కోటేశ్వరరావు , తోట గణేష్ , మానస నాని , కిరణ్ రెడ్డి , నాగళ్ల ప్రసాద్ , నాగల రామారావు , చిల్లగుల్ల వెంకటేశ్వరరావు , బాబురావు , వీరస్వామి , పూచి గోవర్ధన్ , ఉదయ్ ,కంబంపాటి కాంతారావు , ధారావత్ నాగరాజు , మహీంద్రా భాషా , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుబ్లేడ్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

## ..మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** కాకతీయుల కాలం నుంచి పాలనా కేంద్రంగా ఉన్నటువంటి సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని, ఈ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆ గ్రామ ప్రజలు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ని సుబ్లేడ్ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సుబ్లేడ్ గ్రామానికి 15 కిలోమీటర్ల వ్యవధిలో 22 గ్రామపంచాయతీలు ఉన్నాయని ఆ గ్రామపంచాయతీలకు సుబ్లేడ్ గ్రామాన్ని మండల కేంద్రం చేయడం వల్ల సౌకర్యంగా ఉంటుందని, మండల కేంద్రాన్ని కావలసినటువంటి ప్రభుత్వ భూమి 50 ఎకరాలు సుబ్లేడు గ్రామంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలాయపాలెం మండలానికి కొన్ని గ్రామాలు దాదాపుగా 40 కిలోమీటర్ల పరిధిలో ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రముఖ జర్నలిస్ట్ పుట్టిన పురిటిగడ్డ, 'ఇమ్రోజ్' పత్రికవ్యవస్థాపకుడు, దేశ స్వతంత్ర సమరంలో ఏ పత్రిక జర్నలిస్ట్ చేయని ప్రాణత్యాగం చేసిన షోయబుల్లా ఖాన్ పేరు మీద సుబ్లేడ్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. మండల కేంద్రాన్ని కావలసినటువంటి సౌకర్యాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎస్సీ ఎస్టీ హాస్టల్స్, ఆర్ ఐ క్వాటర్స్,ఏపీజీవీబీ బ్యాంక్,హెడ్ పోస్ట్ ఆఫీస్, ఉన్నాయని వారన్నారు. ఈ విషయాలను పాలేరు శాసనసభ్యులు పరిగణంలోకి తీసుకొని సుబ్లేడ్ గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేయాలని, లేనియెడల రాబోయే భవిష్యత్తులో అమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండమల్ల సుందర్, తల్ల మల్లయ్య, పోలే పొంగు కన్నయ్య, పోలే పొంగు వీరస్వామి, ఇస్లావత్ అచ్చా,కమల వీరస్వామి, మందడి మధు,కూరపాటి విజయ్, రేసు మురళి, గుండమల్ల వెంకన్న,గంధసిరి వీరన్న పాల్గొన్నారు.

## అంగన్ వాడీ స్కూల్ కి సీలింగ్ ఫ్యాను బహూకరణ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 1(మనం న్యూస్):** మండలంలోని నాచేపల్లి గ్రామంలో అంగన్ వాడి బడికి సీలింగ్ ఫ్యానును నాచేపల్లి రాయల యూత్ సభ్యులు బహూకరించారు. ఈ సీలింగ్ ఫ్యాన్ ను స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగుండ్ల విజయ్ ద్వారా అంగన్ వాడి టీచర్ నాగలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల యూత్ సభ్యులు గోరంట్ల మారయ్య,దేవ పొంగు నాగరాజు,గట్టిగుండ్ల సురేందర్,గట్టిగుండ్ల తిరుపతిరావు ,గణపారపు బద్రి,గట్టిగుండ్ల గోపి,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** మండలంలోని నాగుపల్లి లో జరుగుతున్న బోణాల మహోత్సవంలో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యేకు నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని ఆయన కోరారు.

## మహేష్ యువసేన ఆధ్వర్యంలో జనసేనాని జన్మదిన వేడుకలు : జిల్లేళ్ళ మహేష్

**కల్లూరు, సెప్టెంబర్ 01(మనం న్యూస్):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2 న పురస్కరించుకుని మహేష్ యువసేన ఆధ్వర్యంలో వాడ వాడలా జన్మదిన వేడుకలు పండుగలా నిర్వహిస్తున్నట్లు జిల్లేళ్ళ మహేష్ అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పలు మండలాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు కంటే విజయ సాయి పాల్గొన్నారు.



# అవకాశ వాదులను ఓడించండి

...అభివృద్ధి కోసం సిపిఎంను గెలిపించండి ...సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

**చర్ల, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** పదవుల కోసం డబ్బుకి అమ్ముడుపోయి చొక్కాలు మార్చినంత సులువుగా రాజకీయ పార్టీలు మార్చే అవకాశవాదులను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో ఓడించాలని నియోజకవర్గ ప్రజలకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతూ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నీతి నిజాయితీగా పనిచేస్తున్న సిపిఎం పార్టీని రానున్న ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి గెలిపించాలని కోరారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు అధ్యక్షతన సిపిఎం చర్ల మండల కమిటీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఏడవ తేదీన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో ధర్నాలు చేయాలని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, వైద్య సౌకర్యాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.భద్రాచలం నియోజకవర్గం లో సాగునీటి వనరుల పుష్కలంగా ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అవసరమైన చిన్న మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా పోడు భూములకు పట్టాలు వచ్చాయని, అయితే ఇంకా 40 శాతం మంది ప్రజలకు పట్టాలు రాలేదని వాటిని కూడా ఇప్పించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది సంభవించిన వరదలు 2023 మార్చి ఏప్రిల్ మాసాల్లో వచ్చిన అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు తీరని అన్యాయం చేసిందని, మండల నియోజకవర్గ కేంద్రాలలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడంలో ఖాళీగా ఉన్న వైద్యులు వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సిపిఎం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి మండల కార్యదర్శి కారం నరేష్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ బి రమేష్ మండల నాయకులు బంధాల చంటి తాటి నాగమణి తాండూరి కృష్ణ పామర్రు బాలాజీ సత్రం పల్లి సాంబశివరావు కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్.సి.ఓ డేవిడ్ రాజ్

.. పదో తరగతి విద్యార్థుల యూనిట్ మార్కుల పరిశీలన ..విద్యార్థినిల పట్ల ప్రత్యక్ష శ్రద్ధ పెట్టాలని టీచర్లకు ఆదేశాలు

**భద్రాచలం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలను ఐటీడీఏ ఏపీవో (జనరల్ ), గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి హెచ్ డేవిడ్ రాజ్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి క్లాసులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యూనిట్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించారు. ప్రతి విద్యార్థిని మార్కులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుంచే... టీచర్లు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక అబద్ధంగా తరగతులను బోధించాలని సూచించారు.అకాడమిక్ క్యాలెండర్ ను అనుసరించి ముందుకు సాగాలన్నారు. పరీక్షల్లో వచ్చిన మార్కులను టీచర్ ప్రత్యక్షంగా పరిశీలించి, మార్కులు తక్కువ వస్తున్న వారిని గుర్తించి వారికి ప్రత్యేకత ఇవ్వాలని ఆదేశించారు.గతేడాది పరీక్ష ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి గణితం పరీక్షల్లో విద్యార్థినిలు అందరూ ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినిల ప్రతిభ పాఠవాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ లో టీచర్స్ తో సమావేశమయ్యారు.ప్రతి టీచర్ సమయపాలన పాటించి విద్యార్థినిలకు అందుబాటులో ఉండాలని, మార్కుల వ్యాల్యూయేషన్ చాలా జాగ్రత్తగా చేయాలని, మార్కుల్లో తక్కువ వస్తున్న వారిని గుర్తించి వారికి ప్రత్యేక తర్ఫీద్ ఇవ్వాలని కోరారు.విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఇంకా మెరుగ్గా రావాలని, ఇందులో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు, పాఠశాల టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శాఖ సమావేశం లో తెల్లం వెంకట్రావు ప్రచారం




**భద్రాచలం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యాలయంలో మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు చుక్కా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్మిక శాఖ సమావేశంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. కార్మికుల సమస్యల పై మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలు కార్మికులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని భద్రాచల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కెసిఆర్ కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు,ఎమ్.డి నవాబ్, జాయింట్ సెక్రెటరీ బొంబోతుల రాజీవ్, మండల యూత్ అధ్యక్షులు గాడి విజయ్, మండల సెక్రెటరీ ఆకుల వెంకట్, కోశాధికారి మాచినేని భాను, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎస్కె రహీం, పుల్లారావు , నాగేంద్ర, గాంధీ ,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం టీచర్ ను నియమించాలి



**భద్రాచలం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** భద్రాచలం మండల పరిధిలోని రాజుపేట గ్రామం లో గల జిపిఎంఎస్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధించడానికి ఇంగ్లీష్ మీడియం టీచర్ ను నియమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం 16 వ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట జిపిఎంఎస్ స్కూల్ నందు సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ స్కూల్లో ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు తరగతులు నడుస్తున్నాయని 51 మంది విద్యార్థులు చదువుతున్నారని ఒక హెడ్మాస్టరు ఇద్దరు ఎస్జిటి టీచర్లు మాత్రమే ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఈ స్కూలును మోడల్ స్కూల్ గా గుర్తించి నిర్వహిస్తున్నప్పటికీ ఇంగ్లీష్ టీచర్ను నియమించలేదని వెంటనే ఇంగ్లీష్ మీడియం టీచర్ను నియమించాలని డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ మీడియం టీచర్ లేకుండా మోడల్ స్కూల్ గా గుర్తిస్తే ప్రయోజనం ఏమిటి అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.స్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్న వారికి గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని వేతనాలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు.తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జోన్ కన్వీనర్ నాదెళ్ల లీలావతి శాఖ కార్యదర్శి కాకా రమణ సభ్యులు గుమ్మడి స్వరూప కాకా చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన విప్ రేగా



**పినపాక, సెప్టెంబర్ 01(మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు ఏర్పాటు చేశామని తెలంగాణ ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం పినపాక మండలంలో విస్తృతంగా ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా పినపాక మండలంలోనీ పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. జగ్గారం, పాండురంగాపురం, జానంపేట, చేగర్శల, టి. కొత్తగూడెం ,దుగునేపల్లి, పినపాక పంచాయతీల పరిధిలోని సిసి రోడ్లకు ఎస్డిఎఫ్ నిధులు సుమారు తొమ్మిది కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలు గ్రామా పంచాయతీలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు ,భవాని శంకర్, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హాస్పిటల్ సిబ్బంది




**భద్రాచలం, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మురికి బట్టలు తో వున్న ఒక అనాథ( మతిస్థిమితం తప్పిన వ్యక్తీ) తలకు గాయం వుండటం గమనించిన ఏరియా హాస్పిటల్ సిబ్బంది, అతనికి షేవింగ్ చేసి స్నానం చేయించారు. తల గాయానికి డ్రస్సింగ్ చేసి, మంచి బట్టలు తొడిగి, కొత్త బెడ్షీట్స్ ఇచ్చి ప్రాథమిక చికిత్స అందించడం జరగింది. దీనికి సహకరించిన డా. యుగంధర్, సెక్యూరిటీ గార్డ్స్ వంశీ, నరేంద్ర రామ్, ఉదయ్, మనోజ్, నాగరాజు కి ధన్యవాదాలు తెలిపారు.

## కడెం వారి వివాహ వేడుకలో పాల్గొన్న తాటి



**దమ్మపేట, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** దమ్మపేట మండలం నాచారం గ్రామంలో కడెం శ్రీనివాసరావు- లత దంపతుల కుమార్తె రమ్య వివాహ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని వధువుని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు మురహరి రాంబాబు జల్లిపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

## సెప్టెంబర్ 11 నుండి అంగన్వాడీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మె



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01 (మనం ప్రతినిధి) :** అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ 26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 11 నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె పై జిల్లా జాయింట్ కలెక్టర్, డిడబ్ల్యుఓలకు సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడీ టీచర్స్,ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మె లోకి వెళ్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు,జిల్లా సంక్షేమ అధికారి లేనినా లకు సమ్మె నోటీస్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఎఐటియుసి జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ సిఐటియు ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు జిలకర పద్మ,అరుణలు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలకు పైగా అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్స్,హెల్పర్స్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని,పని భారాన్ని పెంచుతూ,సంబంధం లేని పనులను కూడా అప్పగిస్తున్నదని అన్నారు.కనీస వేతనం,ఈ ఎస్ ఐ, పి ఎఫ్ ఫ్రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పదే పదే ప్రభుత్వాన్ని కోరుతూ, అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చినా,దశల వారీ ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.పశ్చిమ బెంగాల్,అస్సాం,కర్ణాటక రాష్ట్రాలలో పై సౌకర్యాలు అమలు చేస్తున్నారని అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో సుప్రీం కోర్టు చెప్పినట్లు గ్రాట్యుటీ చట్టం అమలు జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రంపై రాష్ట్రాలలో అమలు జరుగుతున్న ఏ సౌకర్యాలు అమలు చేయడం లేదని అన్నారు.అంగన్వాడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పది రోజుల క్రితం అంగన్వాడీ యునియన్లతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రకటనలను చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరుని టీచర్ గా మార్పు చేశారని,కానీ అంగన్వాడీ జీవితాల్లో ఏ మార్పు రాలేదని అన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి, అస్సాం, కర్ణాటక రాష్ట్రాలలో అంగన్వాడీ లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,హెల్త్ కార్డ్ లను ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో పని చేస్తున్న అంగన్వాడీ సమస్యలపై పరిష్కారానికి చొరవ చూపాలని,లేని యెడల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధక సమ్మె కి వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నారాటి ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్ అంగన్వాడీ సిఐటియు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటరమణ,గోనె మని,కళావతి,అరుణ,రాజ్య లక్ష్మి,రమ్య,శ్రీలత, రుపాదేవి,భవాని, కమల,సుజాత, సరోజ,హేమ,ప్రమీల,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.'

## ఐటీసీ ఎంప్లాయ్ సీఎండీ సంతకం ఫోర్జరీ

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 1 (మనంన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో, జెన్కో సీఎండీ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఉద్యోగ నియామక పత్రం జారీ చేయటంపై ఖైరతాబాద్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనంప్రకారం సారాపాక ఐటీసీ సంస్థలో ప్రవీణ్ ఉద్యోగి విద్యుత్తు సౌధలో తనకు చాలామంది తెలుసని, ఎలక్ట్రిషియన్గా ఉద్యోగం ఇప్పిస్తానని తాను పనిచేసే చోట కార్మికుడిగా ఉన్న మాడపాటి రాజశేఖర్ కు నమ్మబలికాడు.అందుకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు.నియామకపత్రం సిద్ధమైన తర్వాతే డబ్బు ఇస్తాననటంతో ప్రవీణ్ ట్రాన్స్కో, జెన్కో సీఎండీడి. ప్రభాకర్రావు సంతకంతో కూడిన నియామకపత్రాన్ని రాజశేఖర్ కు వాట్సాప్ ద్వారా పంపించాడు.డబ్బు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాజశేఖర్ కు నమ్మకం కుదరక కూకట్ పల్లి లోతనకు తెలిసిన ఎన్. సురేంద్రకుమార్ అనే వ్యక్తికి ఆ పత్రాన్ని పంపించారు.అతడు ఖైరతాబాద్లోని విద్యుత్తు సౌధకు వచ్చి ఆరా తీయగా టీఎస్ జెన్కో విజిలెన్స్ విభాగం దానిపై విచారించి సంతకం ఫోర్జరీ చేసినట్లు గుర్తించింది. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు ప్రవీణ్ పై కేసు నమోదు చేసినట్లు ఖైరతాబాద్ పోలీసులు తెలిపారు.ఉద్యోగాలు నోటిఫికేషన్ ద్వారానే వస్తాయిఏఉద్యోగమైనా సంబంధిత శాఖ నుంచి నోటిఫికేషన్ ద్వారానే వస్తుందని తెలంగాణ ట్రాన్స్కో, జెన్కో సీఎండీ ప్రభాకర్రావు తెలిపారు. పరీక్షలు, అర్హతల ఆధారంగానే అభ్యర్థులు ఎంపికవుతారని చెప్పారు.విద్యుత్తు సంస్థల్లో ప్రస్తుతం ఖాళీలులేవని, తప్పుడు ప్రచా రాన్ని నమ్మొద్దని, ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు కాంట్రాక్టు ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలని, సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేసే మహిళ ఉద్యోగులకు 180 రోజుల పని దినాలతో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు కిషన్‌ఉదర మోహన్, రామకృష్ణ ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## బాలసానికి నియోజకవర్గ ఇన్చార్జ్, ఎన్నికల ఇంచార్జ్ ఇవ్వాలి

### ..బిఆర్ఎస్ ఐదు మండలాల అధ్యక్షులు కార్యదర్శుల డిమాండ్ ...చర్లలో అత్యవసర సమావేశం



**చర్ల, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం కేంద్రంగా భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు కార్యదర్శులు అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న మండల అధ్యక్షులతో పాటుగా కార్యదర్శులు సీనియర్ నాయకులు పాల్గొని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, ఐదు మండలాల గ్రామాలలో అణువణువు తెలిసిన వ్యక్తి బాలసాని లక్ష్మీనారాయణ కు నియోజకవర్గ ఇన్చార్జ్, ఎన్నికల అధికారి బాధ్యతలు ఇవ్వాలని తీర్మానించుకోవడం జరిగింది. అదేవిధంగా గత 20 రోజుల నుంచి నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి పార్టీ కార్యకలాపాలపై బాలసాని లక్ష్మీనారాయణ అధ్యక్షతన రెండు మూడు రోజుల్లో మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి అన్ని విషయాలు చర్చించి అనంతరం అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగరవేయుటకు అన్ని విధాల కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు ముక్తకంఠంగా చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదె బోయిన బుచ్చయ్య, భద్రాచలం మండల అధ్యక్షులు తిరుపతిరావు, మండల సెక్రెటరీ కోండిశెట్టి కృష్ణమూర్తి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు యశోద నగేష్ అధికార ప్రతినిధి బల్ల రాంబాబు, దుమ్ముగూడెం మండల అధికార జానీ పాషా, చర్ల మండలం అధ్యక్షులు సోయం రాజారావు, సర్పంచ్ కాపుల కృష్ణ, యూత్ నాయకులు కాకి అనిల్, వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి శివాజీ, లక్ష్మీనారాయణ, వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, అధికార ప్రతినిధి ఎల్లయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు మాకెందుకు మంచి యూనిఫామ్ ఇవ్వండి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన వంట మహిళా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు మహిళలకు యూనిఫారం అందజేస్తున్నామని చెప్పి సమాచారం ఇవ్వడంతో ఎంఈఓ కార్యాలయానికి చేరుకోగా అక్కడ వారు ఇచ్చిన చీరలు చూసి అవాక్కయ్యారు పిల్లలకు వంటావార్పు చేసే మహిళా కార్మికులకు యూనిఫారం పేరుతో కెసిఆర్ బతుకమ్మ చీరలు ఇవ్వడంతో మహిళలందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చీరలను అక్కడే విసిరిపారేసి ఆందోళన చేపట్టారు. మధ్యాహ్న భోజనం వండటమే చాలా ఇబ్బందిగా ఉందని దానితోపాటు రాగిజావ ఉండమంటున్నారని ఈ చీరలు కట్టుకొని ఏ విధంగా రాగిజావా వండుతారని, కోడిగుడ్లు ఇవ్వట్లేదు గ్యాస్ ఖర్చు ఇవ్వట్లేదు, జీతం కూడా అంతతో మాత్రం గానే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరం పాటు పిల్లలకు భోజనం సదుపాయాలు చేస్తున్న జీతాలు అందించడం లేదని సరుకులు ఇవ్వడం లేదని కోడిగుడ్డు సరఫరా చేయడం లేదని పిల్లలకు ఇవ్వాల్సిన పోషక పదార్థాలు అన్నీ కూడా ఇవ్వాలంటే ప్రభుత్వం అన్ని రకాల సరుకులు సరఫరా చేయాలని లేని పక్షంలో త్వరలోనే సమ్మెబాట పడతామని మహిళలు హెచ్చరికలు జారీ చేశారు.యూనిఫారం అంటే అంగన్వాడి ఆశా వర్కర్లకు ఇచ్చిన చీరల మాదిరిగా మాకు ఇవ్వాలని బతుకమ్మ చీరలు మాకెందుకు అంటూ మహిళ వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పల్లెప్రగతి పనులు. తనిఖీ



**దమ్మపేట, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులు కొత్తగూడెం డివిజినల్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. దమ్మపేట మండలంలోని రంగువారి గూడెం గ్రామంలో పల్లె ప్రగతి పనులు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు తనిఖీ నిర్వహించారు దీనిపై అధికారులకు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామారావు పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న 1969 కొత్తగూడెం పట్టణ ఉద్యమకారుల సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01 (మనంప్రతినిధి):** ఈనెల 3న కొత్తగూడెం పట్టణ 1969 ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘ ప్రతినిధులు తెలియజేశారు. శుక్రవారం కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ తొలి దశ 1969 ఉద్యమంలో కొత్తగూడెం ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని, అలనాటి ఉద్యమ సమయంలో తుపాకీ తోటాలను ఎదుర్కొన్న త్యాగధనులు ఉన్నారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తాము గుర్తింపుకు నోచుకోకుండా ఉండడం దురదృష్టకరమని, ఈనెల 3న తలపెట్టిన సమావేశంలో ఉద్యమకారులంతా కలుసుకొని, భవిష్యత్తు ప్రణాళికతో ముందుకు వెళతామని వారు తెలియజేశారు. అలనాటి ఉద్యమకారులు చాలామంది కనీస గుర్తింపు లేకుండా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని, తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఉద్యమకారులు దయనీయమైన పరిస్థితుల్లో ఉండడం సిగ్గుచేటైన విషయమని వారు తమ బాధను వ్యక్తం చేశారు. ఈనెల 3 న జరగనున్న సమావేశం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న పి ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారులు సంఘ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి అలనాటి ఉద్యమకారులంతా సకాలంలో హాజరై తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘ నాయకులు తిమ్మిరి హరగోపాల్, కే జి ఎస్ మాథ్యూస్ తోపాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ ముద్దుబిడ్డ

## –డాక్టర్ లునావత్ నెహ్రూ నాయక్ –డోర్నకల్ నుంచి బిజెపి పార్టీ టికెట్ రేసులో

**దంతాలపల్లి, సెప్టెంబర్01 (మనం న్యూస్) :** ఎన్నో పోరాటాలు..త్యాగాలు.. కన్నీళ్లు.. కడుపుకోతలు తనను తాను విముక్తం చేసుకోవాడానికి మన తల్లి తెలంగాణ ఇంకా పెనుగులాడుతూనే వుందని ఉస్మానియా యూనివర్సిటీ జెఎసి నాయకుడు డా.లునావత్ నెహ్రూ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.పోరాటాల తెలంగాణలో చరిత్ర గొప్ప అవకాశమిచ్చింది.విద్యార్థి ప్రజా ఉద్యమాలలో ఈ మట్టి బిడ్డగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామ శివారులోని మారుమూల తండా అయిన గోల్ బొడ్కా తండాకు చెందిన లునావత్ హరిసింగ్ ,కమిలీ దంపతులకు 1981 ఎప్రిల్ 20న జన్మించిన లునావత్ నెహ్రూనాయక్ దంతాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విధ్యనభ్యసించి, ఉన్నత విధ్యకై హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో చేరాడు..విద్యతో పాటుగా ఎప్పుడు నిరుపేదల సమస్యలు ,రైతుల కష్టాలు చూసి మౌన వేదనకు గురౌతుండేవాడు.ఈ క్రమంలోనే సాటి విద్యార్థులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో నూనూగు మీసాల ప్రాయంలోనే సమాజంపై తన ప్రశ్నలను ఎక్కుపెట్టి పరిష్కారానికై పరితపించే వాడు.డిగ్రీ పూర్తికాగానే ఉన్నత విద్యకై ఉస్మానియా విశ్వవిద్యాలయం లో అడుగుపెట్టిన నెహ్రూనాయక్ 2006 న ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో నిప్పు కణికై ముందుకు సాగాడు. మారుమూల గిరిజన తండాలో పుట్టి చారిత్రక కర్తవ్య నిర్వాహణలో బాగమయ్యాడు.యూనివర్సిటీలో తోటి విద్యార్థులతో కలిసి గిరిజన సామాజిక విద్యార్థుల్లో చైతన్యం తీసుకుని వచ్చే క్రమంలో తలపెట్టిన గిరిజన విద్యార్థి ఘర్జన ను ముందుడి నడిపించాడు. ఈ క్రమంలోనే విద్యార్థి ఉద్యమంలో... ప్రజాస్వామిక ఉద్యామాల్లో బాగమయ్యాడు. అనేక నిర్బంధాలు 125 అక్రమ కేసులు, జైళ్లు, నిర్భంధాలెన్ని ఎదురైనా తెలంగాణ రాష్ట్ర సాధనలో వెన్నుచుపలెదు. తెలంగాణ ఉద్యమంలో పదివేల కిలోమీటర్ల పాదయాత్ర, బస్సు యాత్ర,సైకిల్ యాత్రతో పాటు సకలజనుల సమ్మెలో చురుగ్గా పాల్గొన్నారు. పార్లమెంటు సాక్షిగా ఢిల్లీలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఎందరో అమరుల త్యాగాలు..బలిదానాలు... విద్యార్థి ప్రజా పోరాటాలలో బిడ్డగా... తో బుట్టుగా.. తమ్ముడిగా..సహచరుడిగా...ఆదరించి , వారి అండదదండలతొ ధైర్యాన్ని పొందుతూ ముందుకు నడిచాడు.ఈ నేపథ్యంలో వెన్నుదన్నుగా నిలిచిన తెలంగాణ తల్లులు.. సబ్బండా వర్గాలు... సమాజం ... విద్యార్థి యువత, ప్రజలు , మీడియా మిత్రుల శ్రేయోభిలాషుల ఆశీస్సులు ,కొండంత అండగా ఉద్యమంలో పాల్గొన్నానని అన్నారు.అలనాటి ఉద్యమ కాలంలో విధ్యార్థులకు సన్నిహితంగా ఉన్న ఈటెల రాజెందర్ తో కలిసి ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. అలనాటి నుండి ఈనాటి వరకు ఈటెల సహచరునిగా ప్రఖ్యాతను సంపాదించుకున్నారు.అలనాడు సీమాంధ్ర పెత్తందారీ నాయకులైన తెలంగాణ వ్యతిరేకులు జగన్ ను అడ్డుకునే క్రమంలో జరిగిన మానుకోట రాళ్ళఘటనలో ప్రత్యేక్షంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా 60 సంవత్సరాలుగా అనేక పోరాటాలు, త్యాగాలు, ఆందోళనలు చేసి తెలంగాణ రాష్ట్రంసాధించుకున్నామని ఇక అన్ని రకాల పీడలు వదిలించుకున్నామని ప్రజలు ఎంతో సంతోషించినారు. కలలుగన్నారు. కానీ అనతి కాలములోనే ఆ సంతోషం భగ్నమవడము ప్రారంభమైంది. నూతన రాష్ట్రంలో సామాజిక న్యాయం, స్వపరిపాలన, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం, పారదర్శక పాలన, అవినీతి రహిత పాలన, పేద ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ మొదలగు ప్రాథమిక అంశాలు పగటి కలలుగానే మిగిలిపోయాయి అని తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు ఆవేదనకు గురి కావడం గమనిస్తూ ఉన్నాం. అన్న వస్త్రం అడగబోతే ఉన్న వస్త్రం కూడా లాక్కున్నట్లు జరుగుతున్నదని ప్రజల ఆవేదన. విద్య, వైద్య రంగాల అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన, చిన్న సన్న కారు మరియు రైతు కూలీ, కౌలు రైతుల సమస్యలు గత ఎనిమిది సంవత్సరాలుగా మరింత జటిలమవుతున్నాయి. ఏరులై పారుతున్న మద్యం, ఈ సారా వ్యాప్తి వలన సంభవిస్తున్న అకాల మరణాలు, కుటుంబ సంక్షోభాలు హృదయ విధారకమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదిసంవత్సరాలు గడుస్తూ వచ్చింది. గత 9 సంవత్సరాలలో రాజకీయ, ఆర్థిక, సామాజిక, ఉపాధి, రంగాల అభివృద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థల తీరు తెన్నులు, ప్రభుత్వ పారదర్శకత, విధాన, పరిపాలన విశ్లేషణ గురించి తెలంగాణ కోసం తపించిన మన ప్రజల కోసం క్రీయాశీల రాజకీయాల్లో బాగం అవ్వడము అవసరమని ఎందరో ప్రజాస్వామికవాదుల.. మిత్రుల...ప్రజల అభీష్టంమేరకు నా జీవితంలో మరో ప్రయాణంకు తొలి అడుగు వేస్తున్నానని పోరాడి సాధించిన స్వరాష్ట్రంలో ఏ ప్రజాస్వామిక ఆకాంక్షల కోసం తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాలు చేసామో ఆ ఆకాంక్షలను నెరవేర్చమని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులుగా త్యాగాల పునాదుల మీద అందలమెక్కిన కేసీఆర్ కుటంబం పాలన మొదలై.. దొరల గడీల పాలన వచ్చి... అవినీతి, అప్పుల కుప్పగా మారిన తెలంగాణ వ్యవస్థను అందరం గమనిస్తున్నాం. అమరవీరుల ఆశయాలు ఎండమావులు అవుతున్న వేళ అన్నదాతల జీవితాల్లో ఆనందం కోసం, యువతకు, నిరుద్యోగులకు న్యాయం కోసం, దళిత, బహుజనుల, సబ్బండ వర్గాల సాధికారత కోసం, మైనార్టీల బతుకు బాగుకోసం, ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగుల కోసం, మహిళలకు సమాన వాటా కోసం నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు వుద్యమ స్పూర్తితో బాగమవుతానని, తెలంగాణలో కేసీఆర్ నిరంకుశ పాలనను బొంద పెట్టడం బిజెపి తోటే సాధ్యమని, డోర్నకల్ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి రాజకీయ ప్రయాణం ఆసన్నమైందని, డోర్నకల్ ఎమ్మెల్యే బరిలో ఉండడానికి బిజెపి పార్టీ నుండి టికెట్ రేసులో ఉన్నట్లు,ఈ ప్రయాణంలో చేయ్యందిస్తారని డోర్నకల్ ప్రజలను వేడుకుంటున్నారు.









## చిన్నంశెట్టి యశ్వంత్ ని పరామర్శించిన తాటి

**దమ్మపేట, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** మండలంలోని సీతారాంపురం గ్రామంలో చిన్నంశెట్టి యశ్వంత్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారి నివాసంలో పరామర్శించి, యశ్వంత్ కు అండగా ఉంటానని తెలిపిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట రామారావు జల్లిపల్లి కిషోర్ సత్యనారాయణ మొరహరి రాంబాబు జల్లిపల్లి నాగేశ్వరరావు , జల్లిపల్లి అప్పారావు కామినేని చంద్రశేఖర రావు జల్లిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..



## దేవుళ్ళనే దోచే దొంగ దొరికాడు..!!




**కురవి, సెప్టెంబర్ 1(మనం న్యూస్) :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కు చెందిన మామిడి గోపి ప్రస్తుతం ఖమ్మంలో ఉంటూ జల్సాలకు అలవాటుపడి దేవాలయాలలో దొంగతనం చేస్తు న్నాడు. ఈనెల 28వ తేదీన కురవి పెద్దచెరువు సమీపంలోని గంగమ్మ తల్లి ఆలయంలో చోరికి పాల్పడ్డాడు. జూన్ 16వ తేదీన కురవి మండలంలోని తాట్యాతండా హనుమంతుని ఆలయంలో, కురవి రామాలయంలో వరుస దొంగతనాలు .. హుండీ చోరి జరిగింది. ఇటీవల కురవి గంగమ్మ తల్లి ఆలయంలో కూడా అదే రీతిలో చోరీ జరగడం పోలీసులకు సవాలుగా మారింది. దీనిని సవాలుగా తీసుకున్న కురవి పోలీసులు ఎస్ఐ గోపి నేతృత్వంలో గంగమ్మతల్లి ఆలయం చోరీ జరిగిన నాలుగు రోజుల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకొని సొత్తు రికవరీ చేశారు. నిందితుడిని రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తారసపడితే పోలీసులకు సమాచారం అందించి శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు. నిందితుడిని పట్టుకున్న సిబ్బందిని అభినందించారు.

## తిప్పని శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా..



**కరకగూడెం, సెప్టెంబరు 1(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రానికి చెందిన ఆంధ్ర జ్యోతి జర్నలిస్ట్ తిప్పని శ్రీను కుమార్తె స్పందన(17)బుధవారం డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతిచెందడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. అంతేకాకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ మండల నాయకుల తదితరులు ఉన్నారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాటమయ్య గుడి శంకుస్థాపన

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 1(మనం న్యూస్):** మండలం లోని రాజేశ్వరపురం లో కాటమయ్య గుడి శంకుస్థాపన కార్యక్రమాన్నీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆఖఖి పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య హాజరయ్యారు.శంకుస్థాపన సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ.... దేవుని సేవలో పాల్గొనటం అదృష్టం గా భావిస్తున్నా న్నారు.ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని బ్రహ్మయ్య చెప్పారు.గుడి నిర్మాణం తొందరగా పూర్తి చేసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమానికి నేలకొండపల్లిసొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి .మరికంటి రేణుబాబు. వజ్జా శ్రీనివాస్,రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య , గ్రామ శాఖ అధ్యక్షుడు దండా రంగయ్య ,ఖఖీఇ జటంగి చంద్రమ్మ,రాజేశ్వరపురం సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణయ్య ,కందాళ యువత అధ్యక్షుడు దాసరి ఉదయ్ పాల్గొన్నారు .

## వివోఏ ల జీతాల పెంపు హర్షనీయం

### –సీఎం కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



**తొర్రూరు, సెప్టెంబర్ 1, (మనం న్యూస్):** రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకుల వివోఏ లకు రక్షాబంధన్ కానుకగా వేతనాల పెంపు చేయడంపై మండలంలోని పలు గ్రామాల వివోఏలు సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వివోఏల సంఘం అధ్యక్షుడు సనికినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాఖీ పండుగ కానుకగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ల కు జీతాల పెంపు చేయడం హర్షనీయమన్నారు. జీతాల పెంపుకు కృషిచేసిన మంత్రి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉపేందర్,వివోఏ ల సంఘం ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మంజుల,కోశాధికారి ఎస్.కె సక్కిన, ఉపాధ్యక్షులు ఈదునూరి రవీందర్, ఓబి లు మమత, సంధ్య, రమ, రజిత, సువర్ణ, రజిత, సుమలత, దర్గన్న, నెహ్రూ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ను రద్దు చేయాలి

### –జాక్టో జిల్లా చైర్మన్ కొరవి సుధాకరా చారి



**తొర్రూరు, సెప్టెంబర్ 01 (మనం న్యూస్) :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాక్టో చైర్మన్ కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు.సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జాక్టో జిల్లా చైర్మన్ కొరివి సుధాకరాచారి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని సిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ విధానానికి రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2003 డీఎస్సీ వారికి న్యాయం చేయాలన్నారు ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ వేసి ఐ ఆర్ ను ప్రకటించాలన్నారు. పండిత్, పీఈటిలకు పదోన్నతులు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు త్వరగా చేపట్టాలన్నారు. టీచర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



**మరిపెడ, సెప్టెంబరు 1 (మనం న్యూస్):** వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ వీవోఏలు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రూ.5వేలు ఉన్న తమ జీతాన్ని రూ.8 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, సీఎం కేసీఆర్ కు ఎల్లప్పుడు రుణ పడిఉంటామన్నారు. ప్రజల మనసెరిగిన నేత మరో మారు సీఎం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాంపెల్లి వెంకన్న, కార్యదర్శి పచ్చిపాల మౌనిక, కోశాధికారి వనం పద్మ, సహాయ కార్యదర్శి మాహెర్నిశ, ఉపాధ్యక్షురాలు శాంత, ఆగౌరావ సలహా దారు కొండూరు వెంకన్న,పి. పద్మ, బి. బిక్షమమ్మ, డి. రాధ, డి.సుభద్రా, వై సుధ, సునీత , మద్దోజు. గీత, సీహెచ్ శైలజ, వసంత, కే రాణి, మోతి లాల్, బి వెంకన్న, ఎల్ మహేష్, మాహెర్నిశ గీత, రజిత, భార్గవి, అరుణ, సువార్త, లలిత, సుజాత, అమిత, పాల్గొన్నారు.

## 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు పొందాలి

### – మరిపెడ తహసీల్దార్ సైదులు



**మరిపెడ, సెప్టెంబరు 1 (మనం న్యూస్):** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని మరిపెడ తహసీల్దార్ సైదులు అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు సవరణ, నూతన ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 02, 03తేదీల్లో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నామని, ఓటు సవరణ, నూతన ఓటు నమోదు తదితర అంశాలకు సంబంధించి సంప్రదించాలన్నారు. గ్రామపంచాయతీలో గల పోలింగ్ స్టేషన్ లో బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటు ఓటరు నమోదు ప్రక్రియ త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక చేయూత



**మరిపెడ, సెప్టెంబరు 1 (మనం న్యూస్):** 1997 – 98 ఎస్ ఎస్ సి జెడ్పీఎస్ఎస్ ఎల్లంపేట బ్యాచ్ కి చెందిన బత్తెం శ్రీనివాస్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై కాలేయ సమస్యతో బాధపడుతున్న తనను తన క్లాస్మేట్స్ సందర్శించి తనకు బాసటగా మేమున్నామని, అధైర్య పడవద్దనీ, వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మెరుగైన ఆరోగ్యం కోసం వారి క్లాస్మేట్స్ నుంచి సేకరించిన 26 వేల రూపాయలను శ్రీనివాస్ కు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులు 25 సంవత్సరాల తర్వాత మా కుటుంబాన్ని గుర్తు పెట్టుకొని మాకు ఈ సహాయాన్ని అందించిన మీకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక గురుమూర్తి, భూక్య కృష్ణ, ఎర్రబెల్లి యాకయ్య ,మాలోత్ భరత్, గుగులోతు హరి ,నెలకుర్తి అశోక్, ఉర్లుగొండ మహేష్, మేక అశోక్, పాల్గొన్నారు. శ్రీనివాస్ కు చేయూత నందించిన వారిలో వారి గురువులు మోహనరావు ,వాసుదేవ రెడ్డి, జేవీవి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ , వారి క్లాస్మేట్స్ గర్రెపల్లి కృష్ణ కిషోర్, డి. ఎస్ జ్యోతి ,డి మానస, ఏ గీతాంజలి,జి.ఉప్పలయ్య, ఎండి యాస్మిన్ ,టి సుప్రియ, ఏ. కిషన్, బి గోపాల్, షహనాజ్ ,భాగ్యలక్ష్మి, శోభారాణి కే.మధు మల్సూర్ , యుగేందర్ , ఎస్ వీరన్న, ఏ నరేష్ , బి.సోమయ్య ,బి రఘు ,ఆది యాకయ్య , బి లక్ష్మి ,బాలకిషన్ ,నాగులు, వి.సురేష్ , బి యాకయ్య పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

### పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి



**మరిపెడ, సెప్టెంబరు 1 (మనం న్యూస్):** సెప్టెంబర్ 1 2004 తర్వాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంల మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించి మండలంలో వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పెన్షన్ విధానం కొనసాగించే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వారు కోరారు.2004 తర్వాత నియమితులై ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ ఆసరా పెన్షన్ కంటే తక్కువగా ఉందని అన్నారు.సుదీర్ఘకాలంగా ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పదవివిరమణ పొందిన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పిఆర్టీయూ బాధ్యులు దోమల లింగన్న,బాయగాని రామ్మోహన్,హరి, వెంకన్న ,శ్రీను, బాలు, సురేష్, రాజకుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్రాకాంక్షను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలి

### బిజెపి కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య

**పెద్దవంగర, సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య అన్నారు, శుక్రవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా 'మేరా చిట్టి మేరా దేశ్' కార్యక్రమాన్ని సీతారాముల దేవాలయం వద్ద ప్రారంభం చేసి పవిత్ర మట్టిని సేకరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి గ్రామం, పట్టణంలో ఉన్న పవిత్ర స్థలాల నుండి, అమరవీరుల ఇంటి నుంచి మట్టిని సేకరించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర సమరయోధుల స్మరకంగా నిర్మిస్తున్న 'అమృత వనం'లో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు, ఆనాటి పోరాట యోధుల వీరత్వం, పటిమ, స్ఫూర్తి, దేశభక్తిని నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందని, భరతమాత విముక్తి పోరాటంలో ఎందరో మహానుభావులు అసువులు బాసారని, దేశ స్వాతంత్రంలో ప్రతి ఒక్కరి కృషి ఉన్నదని, వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, కార్యదర్శి పరుపాటి రామ్మోహన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన కుమార్, తలారి సోమయ్య, కొయ్యేడి ముఖేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు భాస్కరాచారి పాల్గొన్నారు.



## జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే

**మరిపెడ, సెప్టెంబరు 1 (మనం న్యూస్):** మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన మహబూబాద్ జిల్లా న్యూస్ వాస్తవం రిపోర్టర్ బోడపట్ల వెంకన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. శుక్రవారం గుండెపుడి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఇటీవల కాలంలో బోడపట్ల వెంకన్న తండ్రి బోడ పట్ల లాలయ్య షుగర్ లెవెల్ పడిపోయి అకస్మాత్తుగా మృతి చెందారు. మృతునికి భార్య నలుగురు కుమారులు ఉన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పులుసు రజిత చిరంజీవి, వార్డు మెంబర్ బోడపట్ల రవి, కల్లు గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పులుసు వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు పాపిరెడ్డి, వెంకట్ రెడ్డి, సోమ గాని శ్రీనివాస్, కుటుంబ సభ్యులు బోడపట్ల వెంకన్న, బోడపట్ల రాంబాబు, బోడపట్ల శ్రీను, బోడపట్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.